
ఆంధ్రజ్యోతి

బుధవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 31.8, కనిష్ఠం 20.3



కామారెడ్డి
జిల్లా వార్తలు

5

గురువారం 15 ఫిబ్రవరి 2024

కామారెడ్డి డీఎస్పీగా రాజేశ్వర్

కామారెడ్డి టౌన్, ఫిబ్రవరి 14: కామారెడ్డి డీఎస్పీగా డాక్టర్ డి.రాజేశ్వర్‌ను నియమిస్తూ హోంశాఖ బుధవారం ఉత్తర్వులను జారీ చేసింది. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీగా ఉన్న రాజేశ్వర్‌ను కామారెడ్డి డీఎస్పీగా బదిలీ చేసింది. ప్రస్తుతం కామారెడ్డి డీఎస్పీగా ఉన్న ప్రకాష్‌ను మంచిర్యాల ఏసీపీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు కామారెడ్డి డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ప్రకాష్ ఏడాదిన్నరపాటు ఇక్కడ విధులు నిర్వహించారు. ప్రస్తుతం ఆయన బదిలీపై మంచిర్యాల ఏసీబీగా వెళ్లనున్నారు.



గెలుపు గుర్రాల కోసం జోరుగా సర్వేలు!



- ఎంపీ అభ్యర్థులు ఎవరనే దానిపై గుట్టుగా సర్వేలు
- లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ప్రధాన పార్టీల కసరత్తు
- అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా వివరాల సేకరణ
- మండలాలపై సర్వే ఏజెన్సీల ఫోకస్
- కేంద్ర, రాష్ట్ర సంక్షేమ పథకాలు, అభివృద్ధిపైనా ఆరా
- రోజురోజుకూ పెరుగుతున్న ఆశావహులు

కామారెడ్డి,ఫిబ్రవరి14 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రధాన పార్టీలు తమఅభ్యర్థులను బరిలో దింపేందుకు కసరత్తు మొదలుపెట్టాయి. ఇందులో భాగంగా గెలిచే అభ్యర్థుల కోసం ఆయా పార్టీల అధిష్ఠానాలు గుట్టుగా సర్వేలు నిర్వహిస్తున్నాయి. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో త్రిముఖ పోటీ ఉంటుందని ప్రధాన పార్టీలు భావిస్తున్నాయి. దీంతో జహీరాబాద్ పార్లమెంట్ ప్రాంతంలో ఓటర్ల మనోగతం తెలుసుకునేందుకు పార్టీలు సర్వే బాట పట్టాయి. ఈ ఎంపీ స్థానం పరిధిలోని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా కులసమీకరణలు, ఇతరత్రా ప్రభావితం చేయనున్న వర్గాలు, వివిధ అంశాల వారిగా అభిప్రాయాలు సేకరించేందుకు వరుసగా సర్వేలు చేయిస్తున్నాయి. ఏ పార్టీకి ఆ పార్టీ గుట్టుగా సర్వేలు చేయిస్తుండగా మరోవైపు ఆశావహులు సైతం వేర్వేరుగా సర్వేలు చేయించుకుంటున్నారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్ అసెంబ్లీ పరిధిలో సర్వేలు జోరుగా జరుగుతున్నాయి.

● ప్రధాన పార్టీల్లో ఆశావహుల తాకిడి ఎక్కువే..

ప్రధాన రాజకీయ పక్షాలైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌లలో పార్లమెంట్ ఎన్నికలలో పోటీచేసే ఆశావహుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. బీఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎంపీ బీబీపాటిల్‌తో పాటు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి టికెట్ ఆశిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. వీరితో పాటు మరో ఇద్దరు నేతలు సుభాష్‌రెడ్డి రేసులో ఉన్నట్లు పార్టీ శ్రేణుల్లో చర్చ సాగుతోంది. ఇక బీజేపీలో ఆశావహుల సంఖ్య 25 మందికి పైగానే ఉన్నారు. అయితే బీజేపీ అధిష్ఠానం ఇటీవల పార్లమెంట్ అభ్యర్థుల ఎంపికపై సుదీర్ఘ కసరత్తు చేసినట్లు సమాచారం. జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో ఆశావహుల సంఖ్య ఎక్కువగా ఉండడంతో అధిష్ఠానం ఆచీతూచి అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఇటీవల ముగ్గురు అభ్యర్థులపై పార్టీ అధిష్ఠానం మొగ్గు చూపినట్లు సమాచారం. బీజేపీ నుంచి జైపాల్‌రెడ్డి, వడ్డెపల్లి సుభాష్‌రెడ్డి, పైడి ఎల్లారెడ్డి పేర్లు అధిష్ఠానం మదిలో ఉన్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. వీరి ముగ్గురిలో ఎవరు బరిలో ఉంటే గెలుస్తారనే దానిపై అధిష్ఠానం గుట్టుగా సర్వే చేయిస్తున్నట్లు తెలిసింది. ఇక అధికార పార్టీ కాంగ్రెస్ నుంచి మాజీ ఎంపీ సురేష్ షెట్కార్, ఎన్ఆర్ఐ ఉజ్వల్‌రెడ్డి టికెట్ ఆశిస్తున్నారు. వీరిద్దరిలో ఎవరికో ఒకరికి దాదాపు టికెట్ ఖరారు అయ్యే అవకాశాలు ఉన్నాయని పార్టీ వర్గాల్లో చర్చసాగుతోంది. ఎలాగైనా టికెట్ రావాలని ఆశావహులు ప్రయత్నిస్తున్నారు.

● ప్రధాన పార్టీలకు సవాల్‌గా ఎంపీ ఎన్నికలు

పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు అన్ని పార్టీలకు సవాల్‌గా మారింది. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అదే ఊపుతో ఎక్కువ సీట్లు సాధించుకోవడంలో భాగంగా జహీరాబాద్ పార్లమెంట్‌పై ప్రత్యేక దృష్టి సారించింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు నిర్వహించిన విధంగానే తన ఏజెన్సీల ద్వారా సర్వేలను కొనసాగిస్తోంది. కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్, బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గాల్లో పలువురు వద్ద వివరాలను కాంగ్రెస్‌కు చెందిన ఏజెన్సీలు సేకరిస్తున్నాయి. కాంగ్రెస్‌తోపాటు బీఆర్ఎస్, బీజేపీలు సైతం తమతమ ఏజెన్సీలతో సర్వేలు నిర్వహిస్తున్నాయి. రాష్ట్రంలోని పలు యూనివర్సిటీలు, ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన పలువురు విద్యార్థులతో, సర్వే ఏజెన్సీలతో ఆయా ప్రధాన పార్టీల పనితీరు, టికెట్లు ఆశిస్తున్న ఆశావహులతోపాటు ఎవరికి గెలిచే అవకాశాలు ఉన్నాయి. ఎవరిని అభ్యర్థిగా ఉంచితే పార్టీ విజయం సాధిస్తుందనే దానిపై వివరాలు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది.

● ప్రజల నాడి తెలుసుకునేందుకు..

జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్, జహీరాబాద్, ఆందోల్, నారాయణఖేడ్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రజలు ఏవైపు ఉన్నారో వారినాడిని తెలుసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి. జిల్లాలో ప్రధానంగా ఏయే సమస్యలు ఉన్నాయి.. పార్లమెంట్ ఎన్నికల్లో ఏయే అంశాలు కీలకంగా మారనున్నాయి. బీజేపీ చేపడుతున్న అభివృది సంక్షేమ పథకాల పని తీరును ఆరా తీస్తున్నారు.

అయోధ్య రామ మందిరం అంశం ఎన్నికల్లో కీలకంగా మారనుందా.. అయోధ్య రాముని విగ్రహం ఏర్పాటు అనంతరం మారిన పరిస్థితులు ఏమిటీ.. ఏ పార్టీకి ఎలా మేలు చేస్తాయనే తదితర అంశాలను పరిశీలిస్తున్నారు. ఇవే కాకుండా గల్ఫ్‌కు వెళ్లిన కుటుంబ సభ్యులు ఏయే పార్టీకి మొగ్గు చూపుతారు.. కొత్తగా ఓటు హక్కు వచ్చిన వారు ఏ పార్టీ వైపు ఉన్నారు.. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం ఏ పార్టీపై ఎంత ప్రభావం చూపనుంది.. మైనార్టీ ఓట్లు పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించే వైఖరి ఎలా ఉండనుంది.. యువత, మహిళల మొగ్గు ఎటువైపు ఉండనుంది.. అనే తదితర వివరాలు సేకరిస్తున్నారు.

● నిఘా ఏజెన్సీలు సైతం సర్వేలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు, ఇతర వర్గాలకు చెందిన ప్రజల కోసం అమలు చేస్తున్న పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు ప్రభావం చూపుతాయా తదితర అంశాలను సర్వేలో పరిశీలిస్తున్నారు. కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఆయా మండలాల పరిధిలో వివిధ వర్గాల వారిగా వివరాలను సేకరిస్తున్నారు. ఆయా పార్టీలకు చెందిన ఏజెన్సీలతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన నిఘా ఏజెన్సీలు సైతం ఆయా ప్రాంతాల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నాయి. నియోజకవర్గాల్లో సేకరిస్తున్న వివరాలను తమ శాఖల ఉన్నతాధికారులకు నివేదిస్తున్నట్లు తెలుస్తోంది. దీనికి తోడు పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న ఆశావహులు సైతం సొంతగా సర్వేలు చేయించుకుంటూ గెలుపోటములపై అంచనాలు వేసుకుంటున్నారు. తాము పోటీచేస్తే ఎన్ని ఓట్లు పోలవుతాయి అనే అంచాలను వేసుకుంటూ తమ పరిధిలో ఎలాంటి చర్యలు తీసుకుంటే బాగుంటుందో ఆలోచనలు చేస్తున్నారు.

మొదలైన అడ్మిషన్ల దందా!

- పరీక్షలకు ముందే ప్రచారం షురూ
- నిబంధనలు గాలికి.. పీఆర్‌వోలతో ప్రతీరోజు ఫోన్లు
- ఇప్పటికే జిల్లా కేంద్రంలో ఓ కార్పొరేట్ కళాశాలలో 40 అడ్మిషన్లు
- అసలు ఆ పాఠశాల ఆనవాళ్లు కూడా లేని వైనం
- ఓల్డ్ ఎన్‌హెచ్-7 రోడ్డులోని ఓ పాఠశాలలో ఏర్పాటుచేస్తామంటూ దందా




కామారెడ్డిటౌన్, ఫిబ్రవరి14: కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి అప్పుడే అడ్మిషన్ల దందాకు తెరలేపుతున్నాయి. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రక్రియను ఇప్పటినుంచే ప్రారంభించాయి. పదో తరగతి పరీక్షలు, వార్షిక పరీక్షలు పూర్తి ముందే పిల్లలను ఇంటర్ తమ కళాశాలలో చేర్పించాలంటూ తల్లిదండ్రులకు ఫోన్లు వస్తున్నాయని వాపోతున్నారు. పాఠశాల స్థాయిలో అయితే ఓ ప్రముఖ కార్పొరేట్ పాఠశాల అసలు ఎక్కడ కూడా పాఠశాలను ఏర్పాటు చేయకముందే 40 వరకు అడ్మిషన్లు సైతం చేపట్టడం గమనార్హం. ఓల్డ్‌ఎన్‌హెచ్-7 రోడ్డులోని ఓ ప్రైవేట్ పాఠశాలలో సదరు కార్పొరేట్ పాఠశాలను ఏర్పాటు చేస్తామంటూ దందా మొదలుపెట్టారని విద్యా శాఖ అధికారుల దృష్టికి తీసుకుపోయిన చర్యలు కరువయ్యాయని విద్యార్థి సంఘ నాయకులు ఆరోపిస్తున్నారు. అయితే ఇప్పుడు తమ పిల్లలను చేరిస్తే భారీ డిస్కౌంట్‌లను ఇస్తామని ఆ తర్వాత మీరు కోరుకున్న బ్రాంచ్‌లు దొరకడం కష్టమంటూ ప్రచారం నిర్వహించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు కొద్దిరోజుల తర్వాత అడ్మిషన్లు ఎక్కడ దొరకవేమోననే అయోమయంలో కళాశాలు, పాఠశాలలో చేర్పించేందుకు తొందరపడుతూ డబ్బులు సైతం చెల్లించేందుకు సిద్ధపడుతున్నారు.

● పీఆర్‌వోల తిష్ట

ప్రైవేట్ విద్యాసంస్థల పీఆర్‌వోలు జిల్లాలోని ఆయా డివిజన్ల పరిధిలో ఇప్పటికే తిష్ట వేసి దందా షూరు చేశారనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. పదోతరగతి పరీక్షలు రాసే విద్యార్థుల పాఠశాలలకు వెళ్తూ యాజమాన్యాలను సంప్రదించి విద్యార్థుల ఫోన్ నంబర్లను సేకరిస్తున్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్లు చేస్తూ అడ్మిషన్లు తీసుకోవాలని చెప్తున్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులను కలుస్తూ వారిని ప్రసన్నం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. తమ కళాశాలలకు అడ్మిషన్లు ఇప్పించాలంటూ వారికి ఆఫర్లు ప్రకటిస్తున్నారు. చదువులో మెరుగ్గా ఉన్న విద్యార్థుల వివరాలను ముందే తీసుకుని అవసరమైతే విద్యార్థుల తల్లిదండ్రులను కూడా కలుస్తున్నారు. కొందరు హెచ్‌ఎంలు ప్రైవేట్ విద్యాసంస్థలకు సహకరిస్తున్నారని విద్యార్థి సంఘ నాయకులు పేర్కొంటున్నారు. ఇప్పటికే జిల్లా కేంద్రంలో ఓ కార్పొరేట్ పాఠశాలలో 8, 9, 10 తరగతులకు ఎలాంటి అనుమతులు లేకుండా కొనసాగిస్తూ విద్యార్థులను మోసగించిందని, ప్రస్తుతం మరో కార్పొరేట్ పాఠశాల అసలు పాఠశాలనే ప్రారంభించకుండా 40కి పైగా అడ్మిషన్లను చేసిందని ఇంత జరుగుతున్న విద్యాశాఖధికారులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.

● నిబంధనలకు వ్యతిరేకంగా..

అడ్మిషన్ల ప్రక్రియను ముందుగానే చేపట్టడం నిబంధనలకు వ్యతిరేకమని విద్యార్థి సంఘ నాయకులు చెప్తున్నారు. పరీక్షలు పూర్తయి, ఫలితాలు వెలువడిన తర్వాత మే, జూన్‌లో ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం కావాల్సిఉంది. కానీ కొన్ని కార్పొరేట్ సంస్థలు మూడు, నాలుగు నెలల ముందునుంచే ప్రక్రియను ప్రారంభించాయి. తమ కళాశాలల్లో మెరుగ్గా సౌకర్యాలు ఉన్నాయని ఫలితాలు బాగున్నాయని అడ్మిషన్లు తీసుకోవాలని చెప్తున్నారు. ముందు అడ్మిషన్లు తీసుకుంటే రాయితీ ఉంటుందని, వివిధ విభాగాల్లో సీట్లు లభిస్తాయని పేర్కొంటున్నారు.



కామారెడ్డి, బాన్సువాడ కమిషనర్ల నియామకం

కామారెడ్డిటౌన్, ఫిబ్రవరి 14: జిల్లాలోని కామారెడ్డి, బాన్సువాడ మున్సిపల్ కమిషనర్లను నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులను జారీ చేసింది. కామారెడ్డి మున్సిపల్ కమిషనర్‌గా కే.సుజాతను మున్సిపల్ కమిషనర్‌గా నియమించింది. గతంలో ఖమ్మం జిల్లా సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసి బదిలీపై ఇక్కడికిరానున్నారు. బాన్సువాడ మున్సిపల్ కమిషనర్‌గా ఎంఎ అలీమ్‌ను నియమించింది. ఈయన పెద్దపల్లి జిల్లా రామగుండం నుంచి బదిలీపై రానున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మూడేళ్లుగా ఒకే చోట పనిచేస్తున్న అధికారులను బదిలీలు చేపడుతుండగా ఇప్పటికే కామారెడ్డి కమిషనర్‌గా దేవేందర్ రామాయంపేటకు, ఎల్లారెడ్డి కమిషనర్ జీవన్‌లు నారాయణఖేడ్‌కు మంగళవారం బదిలీ అయిన విషయం తెలిసిందే.



షబ్బీర్‌అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు

కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ కౌన్సిలర్‌లు

కామారెడ్డి టౌన్, ఫిబ్రవరి 24: కామారెడ్డి మున్సిపాలిటీలోని బీఆర్ఎస్‌కు చెందిన 7వ వార్డు కౌన్సిలర్ భూక్యరాజు, 3వ వార్డు కౌన్సిలర్ రాజు, 6వ వార్డు కౌన్సిలర్ ఆకులరూప భర్త రవి కాంగ్రెస్ నాయకుడు ఉరుదొండ రవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం హైదరాబాద్‌లోని ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ నివాసంలో బీఆర్ఎస్‌కు చెందిన కౌన్సిలర్‌లకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా షబ్బీర్‌అలీ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ కౌన్సిలర్‌లు కామారెడ్డి మున్సిపల్ అభివృది కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని భావించి తాము పెద్దఎత్తున పార్టీలోకి వస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్నివర్గాలకు సమన్యాయం జరుగుతుందని తాము విశ్వసిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న స్థలాన్ని పరిశీలిస్తున్న సీఐ

ప్రమాదాల నివారణకు చర్యలు: సీఐ

నాగిరెడ్డిపేట, ఫిబ్రవరి 14: జాతీయ స్థాయి 6వ మాస్టర్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ యోగా పోటీల్లో నాగిరెడ్డిపేట ఏఎస్సై సీహెచ్ ఉమేష్ మూడో స్థానంలో నిలిచి బ్రోన్జ్ మెడల్ సాధించారు. జాతీయ స్థాయి యోగా పోటీలు ఈనెల 8 నుంచి 14వరకు గోవాలో సాగాయి. ఈ పోటీల్లో తెలంగాణ నుంచి ఏఎస్సై ఉమేష్ పాల్గొని మూడోస్థానం సాధించి బ్రోన్జ్ మెడల్ కైవసం చేసుకున్నట్లు ఎస్సై రాజు తెలిపారు. ఏఎస్సై ఉమేష్ మెడల్ సాధించడం పట్ల ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసు లు, సీఐ రవీందర్‌నాయక్, ఎస్సై రాజు, స్థానిక పోలీసు సిబ్బంది ఉమేష్‌ను అభినందించారు.

జాతీయస్థాయి యోగా పోటీల్లో నాగిరెడ్డిపేట్ ఏఎస్సైకి మెడల్



మెడల్ అందుకుంటున్న ఏఎస్సై ఉమేష్

నాగిరెడ్డిపేట, ఫిబ్రవరి 14: జాతీయ స్థాయి 6వ మాస్టర్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ యోగా పోటీల్లో నాగిరెడ్డిపేట ఏఎస్సై సీహెచ్ ఉమేష్ మూడో స్థానంలో నిలిచి బ్రోన్జ్ మెడల్ సాధించారు. జాతీయ స్థాయి యోగా పోటీలు ఈనెల 8 నుంచి 14వరకు గోవాలో సాగాయి. ఈ పోటీల్లో తెలంగాణ నుంచి ఏఎస్సై ఉమేష్ పాల్గొని మూడోస్థానం సాధించి బ్రోన్జ్ మెడల్ కైవసం చేసుకున్నట్లు ఎస్సై రాజు తెలిపారు. ఏఎస్సై ఉమేష్ మెడల్ సాధించడం పట్ల ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసు లు, సీఐ రవీందర్‌నాయక్, ఎస్సై రాజు, స్థానిక పోలీసు సిబ్బంది ఉమేష్‌ను అభినందించారు.

బధిర విద్యార్థులకు నిర్ధారణ శిబిరం

నిజామాబాద్ అర్బన్, ఫిబ్రవరి 14: జిల్లాకేంద్రంలోని భవిత కేంద్రాలలో విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో వీ హియర్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో నిజామాబాద్ రూరల్ డివిజన్‌లలో విద్యనభ్యసిస్తున్న బధిర విద్యార్థులకు నిర్ధారణ శిబిరాన్ని బుధవారం శంకర్‌భవన్ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహిత విద్యాధికారి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ జిల్లాలో పనిచేస్తున్న ఐఈఆర్‌పీల ద్వారా గుర్తించబడిన బధిర విద్యార్థులందరికీ ఈ శిబిరానికి తీసుకొచ్చి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. 75 మంది బధిర విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. ఇందులో ఎంఈవో రామారావు, వి హియర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు సాహెల్, రోహన్, కుల్‌దీప్ పాల్గొన్నారు.

పంపకాలకు వేళాయే!

- ఢిల్లీలోని ఉమ్మడి ఆస్తుల విభజనకు ముందడుగు
- 19.781 ఎకరాలలో.. ఏపీకి 11.356, తెలంగాణకు 8.245 ఎకరాలు
- తెలంగాణ ప్రతిపాదనకు ఏపీ ఓకే



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): దేశ రాజధాని ఢిల్లీలో రెండు తెలుగు రాష్ట్రాలకు ఉమ్మడిగా ఉన్న ఆస్తుల విభజనలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఉమ్మడి(ఆంధ్రప్రదేశ్, తెలంగాణ)భవన్ విభజనకు మార్గం సుగమమైంది. మొత్తం 19.781 ఎకరాలలో ఉన్న ఉమ్మడి భవన్ ఆస్తులలో ఏపీకి 11,356 ఎకరాలు, తెలంగాణకు 8.245 ఎకరాలు కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు ఏపీ సర్కారు సుముఖత వ్యక్తం చేసింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వ స్పందనను కేంద్ర హోంశాఖ బుధవారం తెలంగాణ ప్రభుత్వానికి తెలియజేసింది. తెలంగాణ సీఎం ఎ.రేవంత్ రెడ్డి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి చొరవతో గత నెలలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ భవన్ అధికారులతో కేంద్ర హోంశాఖ కీలక సమావేశం నిర్వహించింది. అనంతరం ఉమ్మడి ఆస్తుల విభజనపై తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. ఏపీ భవన్ కింద ఉన్న గోదావరి బ్లాక్ 4.315 ఎకరాలు, శబరి బ్లాక్‌తో పాటు అంతర్గత రహదారులు, దుకాణాలు(ఆక్రమణకు గురైన ప్రాంతం) ఉన్న 0.512 ఎకరాలు, నర్సింగ్ హాస్టల్ 3.359 ఎకరాలు, పటౌడీ హౌస్‌లో 2.396 ఎకరాలు ఏపీకి ఇచ్చేలా ప్రతిపాదన చేశారు. అదే విధంగా శబరి బ్లాక్ కింద ఉన్న 3 ఎకరాలు, పటౌడీ హౌస్‌లో ఉన్న 5.245 ఎకరాలు తమకు కేటాయించేలా తెలంగాణ ప్రతిపాదన చేసింది. అయితే తమకు ప్రతిపాదించిన అంతర్గత రహదారులు, దుకాణాలు(ఆక్రమణలు) ఉన్న ప్రాంతం(0.512 ఎకరాలు) విలువ దాదాపు రూ.250 కోట్లు అని, ఆ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోలేకపోతే అందుకు సరి సమానమైన భూమిని శబరి బ్లాక్ లేదా పటౌడీ హౌస్‌లోని భూమి నుంచి కేటాయించాలని ఏపీ షరతు విధించింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వ వివరణ కోరుతూ కేంద్ర హోంశాఖ బుధవారం తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాసింది.

58:42 నిష్పత్తిలో పంపకాలు..

ఢిల్లీలోని ఉమ్మడి ఏపీ భవన్‌కు భూములు, భవనాలు సహా దాదాపు రూ.9,913.505 కోట్ల(దాదాపు పది వేల కోట్లు) విలువైన ఆస్తులు ఉన్నాయి. గోదావరి బ్లాక్, శబరి బ్లాక్, నర్సింగ్ హాస్టల్, పటౌడీ హౌస్ అనే విభాగాల కింద ఉమ్మడి భవన్ ఆస్తులు ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రానికి బయట ఉన్న ఆస్తులను రెండు తెలుగు రాష్ట్రాలు 58:42 నిష్పత్తిలో పంచుకోవాలని రాష్ట్ర పునర్విభజన చట్టంలో పొందుపరిచారు. కాగా, భవన్ పంపకాలలో ఏపీకి 58.32శాతం, తెలంగాణకు 41.68 శాతం ఆస్తులు రానున్నాయి. తెలంగాణ ప్రభుత్వం పటౌడీ హౌస్‌లోని 5.245 ఎకరాల్లో నూతన తెలంగాణభవన్ నిర్మించేందుకు సిద్ధమవుతోంది.



తమ సోదరుడి పాడె మోస్తున్న మల్లు భట్టి విక్రమార్క, రవి

సోదరుడికి కన్నీటి వీడ్కోలు పలికిన భట్టి

- పాడె మోసి నివాళులు

వైరా, ఫిబ్రవరి 14: అనారోగ్యంతో మృతిచెందిన విశ్రాంత ఆయుష్ అదనపు డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లు అంత్యక్రియలు బుధవారం ఆయన స్వగ్రామంలో అశ్రునయనాల మధ్య ముగిశాయి. డాక్టర్ వెంకటేశ్వర్లు సోదరులైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి డాక్టర్ మల్లు రవి ఆయన పాడె మోసి నివాళులర్పించారు. అంత్యక్రియలకు ముందు డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లు భౌతికకాయాన్ని పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు సందర్శించి నివాళులర్పించారు. అనంతరం అంతిమయాత్రతో ఆయన స్వగ్రామమైన స్నానాల లక్ష్మీపురానికి తీసుకువచ్చారు. గంటసేపు గ్రామస్థుల సందర్శనార్థం అక్కడ ఉంచారు. ఆ తర్వాత ఆయన వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు నిర్వహించారు.

రాష్ట్రంలో భారీగా అధికారుల బదిలీలు

- మునిసిపల్ కమిషనర్లు, వ్యవసాయశాఖలో అసిస్టెంట్ డైరెక్టర్లతో పాటు 95 మంది డీఎస్పీలకు స్థానచలనాలు
- జీహెచ్ఎంసీలో కమిషనర్ల బదిలీలు చర్చనీయాంశం

హైదరాబాద్, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో.. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అధికారుల బదిలీలు చేపట్టింది. ఈ మేరకు సంబంధిత శాఖలు బుధవారం ఉత్తర్వులు జారీ చేశాయి. రాష్ట్రవ్యాప్తంగా మునిసిపాలిటీలు, కార్పొరేషన్లలో విధులు నిర్వహిస్తున్న 114 మంది కమిషనర్లను బదిలీ చేస్తూ రాష్ట్ర మునిసిపల్‌శాఖ ఉత్తర్వులిచ్చింది. మంగళవారం 40 మంది కమిషనర్లను బదిలీ చేయగా బుధవారం మరో 74 మంది కమిషనర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులిచ్చింది. ప్రధానంగా జీహెచ్ఎంసీ పరిధిలో దీర్ఘకాలంగా పనిచేస్తున్న మునిసిపల్ కమిషనర్ల బదిలీ చర్చనీయాంశమైంది. గత ప్రభుత్వ పెద్దల అండదండలతో ఏళ్లుగా జీహెచ్ఎంసీ పరిధిలో తిష్టవేసిన పలువురు కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లకు స్థానచలనం కల్పించారు. అలాగే రాష్ట్ర వ్యవసాయశాఖలో పనిచేస్తున్న తొమ్మిది మంది అసిస్టెంట్ డైరెక్టర్లను బదిలీ చేస్తూ రాష్ట్ర వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు ఉత్తర్వులు జారీచేశారు. మహబూబాబాద్ డీఏవోగా అభిమన్యు, భద్రాద్రి కొత్తగూడెం డీఏవోగా బి.బాబూరావు, సూర్యాపేట డీఏవోగా శ్రీధర్‌రెడ్డిని నియమించారు. పలు డివిజన్లకు ఏడీఏలను కూడా మార్చారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా సివిల్, తదితర విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న 95 మంది డీఎస్పీలను బదిలీ చేస్తూ డీజీపీ రవిగుప్తా బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం 110 మంది డీఎస్పీలు బదిలీ కాగా రెండో జాబితాలో మరో 95 మందిని బదిలీ చేశారు.

బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా రేపు సార్వత్రిక సమ్మె

బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలపై ఫిబ్రవరి 16న నిర్వహించనున్న కార్మిక సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఉద్యోగ, కార్మిక, రైతాంగ ప్రజావ్యతిరేక విధానాలను, కార్పొరేట్, మతోన్మాద రాజకీయాలను వ్యతిరేకిస్తూ కేంద్ర ట్రేడ్ యూనియన్ సంఘాలు, రైతుసంఘాల ఐక్యవేదిక సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) దేశవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిచ్చాయని పేర్కొన్నాయి. ఈ మేరకు వామపక్ష పార్టీల తరఫున సీపీఐ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఐఎంఎల్(ప్రజాపంథా) పోటు రంగారావు, సీపీఐఎంఎల్ (న్యూడెమోక్రసీ) చలపతిరావు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.



ప్రజాహిత యాత్రలో బండి సంజయ్

'కాళేశ్వరం' బాధ్యులను ఎందుకు అరెస్టు చెయ్యలే?

- ఎంపీ బండి సంజయ్

సిరిసిల్ల, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): కేంద్ర డ్యామ్ సేఫ్టీ అథారిటీ బృందం కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను సందర్శించి నివేదిక రూపొందించి చర్యలు తీసుకోవాలని కోరినా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ ఆరోపించారు. కాళేశ్వరం బాధ్యులను ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. అంతేకాక, ఎన్నికల టికెట్ కోసం కన్నకొడుకు పేరునే మార్చేసిన ఘనుడు కేసీఆర్ అని విమర్శించారు. కేటీఆర్ అసలు పేరు కల్వకుంట్ల అజయ్‌రావు అని వెల్లడించారు. సిరిసిల్ల నియోజకవర్గంలోని గంభీరావుపేట, ముస్తాబాద్, తంగళ్లపల్లి మండలాల్లో బండి సంజయ్ బుధవారం ప్రజాహిత యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ తనకు టికెట్ ఇవ్వడం లేదని తెలుసుకున్న కేసీఆర్.. అజయ్‌రావును తీసుకెళ్లి మీ పేరే పెట్టుకున్నానని ఆయనకు చెప్పి టికెట్ తెచ్చుకున్న మోసగాడు కేసీఆర్ అని విమర్శించారు. అబద్ధాలు, మోసాల్లో కేటీఆర్ అయ్యను మించిపోయాడని ఎద్దేవా చేశారు. అయ్య(కేసీఆర్) ఏక్ నంబర్ అయితే కొడుకు(కేటీఆర్) దస్ నంబరని అన్నారు. తెలంగాణకు కేంద్రం పెద్ద ఎత్తున నిధులు ఇస్తోందని, రాజన్న సిరిసిల్ల జిల్లాకు రూ. 1,408 కోట్లు నిధులు ఇచ్చిందని తెలిపారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేస్తే రాముడికి ఓటు వేసినట్లేనని తెలిపారు. తెలంగాణ ప్రజల పక్షాన బీజేపీ కొట్లాడితే కాంగ్రె‌స్‌కు అధికారం ఇవ్వడం న్యాయమా? అని అడిగారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేసే పరిస్థితి లేదని, ఎన్నికల కోడ్ నెపంతో ఆ పార్టీ నేతలు తప్పించుకునే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.

రాష్ట్రంలో 2 లక్షల మందికి 'ముఫ్త్ బిజిలీ'!

(మొదటి పేజీ తరువాయి)

తొలిదశలో భాగంగా 34,59,585 మందికి ఉచితంగా విద్యుత్‌ను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సూత్రప్రాయంగా నిర్ణయించింది. ఇదే సమయంలో ప్రధాని మోదీ ప్రకటించిన ముఫ్త్ బిజిలీ యోజన రాష్ట్రంలో సంపూర్ణంగా అమలయితే దాదాపు 2 లక్షల మందికి లబ్ది చేకూరవచ్చని సంబంధిత అధికారవర్గాలు తెలిపాయి. ఈ మేరకు రాష్ట్రప్రభుత్వంపై గృహజ్యోతి భారం స్వల్పంగా తగ్గే అవకాశం ఉంది. మరోవైపు, ప్రతీ నెల 150 యూనిట్ల దాకా విద్యుత్ వినియోగించేవారికి 1-2 కిలోవాట్ల రూఫ్‌టాప్ సోలార్ యూనిట్ ఏర్పాటు చేసుకోవటానికి అవకాశం ఉంది. దీనికి రూ.1.10 లక్షలు వ్యయం కానుండగా... రూ.60 వేలు సబ్సిడీ లభిస్తుంది. మిగిలిన రూ.50 వేలు సొంతంగా పెట్టుకోవాలి. 150 యూనిట్ల విద్యుత్ వాడకానికి నెలకు రూ.700 దాకా బిల్లు వచ్చే అవకాశం ఉండగా... సోలార్ యూనిట్‌తో రూ.625 మేర ఆదా అవుతుందని, బిల్లు కేవలం రూ.75 మాత్రమే చెల్లించే పరిస్థితి ఉంటుందని తెలుస్తోంది. కేంద్ర పథకం కింద రూఫ్‌టాప్ (ఇంటి పైకప్పు మీద) సోలార్ యూనిట్లు పెట్టుకుంటే... వేసవిలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల దాకా విద్యుత్తు ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంటుంది. ఈ విద్యుత్‌ను సొంతంగా వాడుకోవచ్చు లేదా డిస్కమ్‌లకు విక్రయించుకోవచ్చు. చీకటిపడ్డాక సౌరవిద్యుత్ ఉత్పత్తి ఆగిపోతుంది కాబట్టి ఆ సమయంలో బ్యాటరీలో నిల్వ చేసిన కరెంట్‌ను లేదా డిస్కమ్‌లు సరఫరా చేసే కరెంట్‌ను వాడుకోవాల్సి ఉంటుంది. కాగా, వినియోగదారుల నుంచి కొనుగోలు చేసే విద్యుత్ ధరను కేంద్రం ఖరారు చేయనుంది.

యూనిట్ల వినియోగం	సోలార్ ప్లాంట్	వ్యయం	కేంద్రం సబ్సిడీ	వినియోగదారుడు భరించాల్సింది
0-100	1 కిలోవాట్	రూ.60 వేలు	రూ.30 వేలు	రూ.30 వేలు
150	2 కిలోవాట్లు	రూ.1.10 లక్షలు	రూ.60 వేలు	రూ.50 వేలు
300	3 కిలోవాట్	రూ.1.65 లక్షలు	రూ.78 వేలు	రూ. 87 వేలు

ముఫ్త్ బిజ్లీ యోజన

ముఫ్త్ బిజ్లీ యోజనలో ఒక కిలోవాట్ సోలార్ ప్లాంట్‌కు రూ.30 వేలు, రెండు కిలోవాట్లకు రూ.60 వేలు, మూడు లేదా అంతకన్నా ఎక్కువ కిలోవాట్ సోలార్ ప్లాంట్లకు రూ.78 వేలు సబ్సిడీ లభిస్తుంది.

భారీగా పెరిగిన సబ్సిడీ

సోలార్ రూఫ్‌టాప్ పథకం ప్రారంభించిన కొత్తలో కేంద్రం 3 కిలోవాట్లదాకా 40 శాతం సబ్సిడీ ఇస్తుండేది. అయితే, క్రమేణా దీనిని తగ్గించుకుంటూ వచ్చారు. ప్రస్తుతం ప్రతి కిలోవాట్‌కు రూ.18 వేల చొప్పున 3 కిలోవాట్లకు రూ.54 వేలు సబ్సిడీ ఇస్తున్నారు. 3 కిలోవాట్ల నుంచి 10 కిలోవాట్ల దాకా కిలోవాట్‌కు రూ.9 వేల చొప్పున సబ్సిడీ ఇస్తున్నారు. ఇక అపార్టుమెంట్లు వంటి గ్రూప్ హౌసింగ్‌కు కిలోవాట్‌కు రూ.9 వేల దాకా సబ్సిడీ లభిస్తోంది. అయితే, ప్రస్తుతం ప్రకటించిన ముఫ్త్ బిజిలీ యోజనలో సబ్సిడీని భారీగా పెంచారు. ఈ పథకం కింద సోలార్ ప్లాంట్ ఏర్పాటు కోసం http://pmsuryaghar.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ప్రభుత్వ ఆమోదం లభించిన తర్వాత ఇంటి పైకప్పు మీద సోలార్ యూనిట్ పెట్టుకోవచ్చు. దక్షిణ డిస్కమ్ (ఎస్పీడీసీఎల్-హైదరాబాద్) పరిధిలో 80 మంది, ఉత్తర డిస్కమ్ (ఎన్పీడీసీఎల్-వరంగల్) పరిధిలో 82 మంది సోలార్‌ప్లాంట్ విక్రేతలు ఉన్నారు.

బీఆర్ఎస్‌కు షాక్

కాంగ్రె‌స్‌లో చేరిన 36 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు

కొత్తగూడెం టౌన్/వైరా/సూర్యాపేట, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్‌కు భారీ షాక్ తగిలింది. కొత్తగూడెం, సూర్యాపేట మునిసిపాలిటీకి చెందిన కౌన్సిలర్లు పార్టీ ఫిరాయించారు. కొత్తగూడెం మునిసిపాలిటీలో బీఆర్ఎస్‌కు చెందిన ఓ కౌన్సిలర్‌తో పాటు పలువురు మహిళా కౌన్సిలర్ల భర్తలు, బంధువులు సుమారు 20 మంది కాంగ్రె‌స్‌లో చేరారు. వీరంతా బుధవారం ఖమ్మం జిల్లా వైరాలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నాయకులకు ఏఐసీసీ పరిశీలకుడు రోహిత్‌చౌదరి కాంగ్రెస్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ నెల 19న కొత్తగూడెం చైర్‌పర్సన్ సీతాలక్ష్మిపై అవిశ్వాస తీర్మానం పెడుతున్న నేపథ్యంలో బీఆర్ఎస్‌కు చెందిన నాయకులు కాంగ్రె‌స్‌లో చేరడం రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, తదితరులు పాల్గొన్నారు. మరోవైపు, ఎన్నో హై డ్రామాల మధ్య సూర్యాపేట మునిసిపల్ చైర్‌పర్సన్ పదవిని బీఆర్ఎస్ నిలబెట్టుకున్నప్పటికీ బీఆర్ఎస్ అసమ్మతి కౌన్సిలర్లు మాత్రం చేజారిపోతున్నారు. మునిసిపల్ చైర్‌పర్సన్ పదవిని ఆశించిన 31వ వార్డు కౌన్సిలర్ కొండపల్లి నిఖిలను, ఆమె భర్త దిలీప్‌రెడ్డిని బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేయడంతో 16 మంది అసమ్మతి కౌన్సిలర్లు బుధవారం మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి14: కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై ఈనెల 16న వామపక్ష పార్టీలు నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్‌జహాన్ అన్నారు. బుధవారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో పోస్టర్‌లను ఆవిష్కరించిన అనంతరం ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మికుల జీవితాలతో ఆటలాడుతున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. నాలుగు లెబర్ కోడ్‌లు అమలు చేస్తూ కార్మికుల సంఘటిత శక్తిని విచ్ఛిన్నం చేస్తూ కార్మిక పోరాటాలను నిర్వీర్యం చేస్తుందని, మతంపేరుతో కార్మిక వర్గాల్లో సైతం విభజన తెస్తూ రాజ్యాంగ విలువలను కాలరాస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ కుతాడి ఎల్లయ్య, నాయకులు సాయిలు, యాదవరాజు, వి.సంతోషి, బాలయ్య, ఎండి.రఫీక్, జావిద్, తదితరులు పాల్గొన్నారు.

రుద్రూరు: 16న కార్మిక సంఘాలు తలపెట్టిన గ్రామీణ భారత్ బంద్ సమ్మెలో పాల్గొంటామని బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో రుద్రూరు ఫుడ్అండ్ సైన్స్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వెంకటరెడ్డికి సమ్మె నోటీసు అందజేశారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ, జాయింట్ ప్లాట్ ఫాం ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా ఆశా కార్యకర్తలందరూ పాల్గొంటారని నోటీసులో పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వ కార్మికుల పట్ల మొండిగా వ్యవహరిస్తే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్, యూనియన్ అధ్యక్షురాలు ఉమా, మహ్మద్ రఫీ, భూమవ్వ, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

పెద్దబజార్: కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ మతతత్వ విధానాలను ప్రతిఘటించాలని తెలంగాణ ప్రగతిశీల బీడీవర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వనమాల కృష్ణ అన్నారు. బుధవారం నగరంలోని కోటగల్లిలోగల శ్రామిక్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 16న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేసేందుకు వేలాదిగా కార్మికులు తరలిరావాలని అన్నారు. ఎన్నో ఏళ్ల పోరాడి సాధించుకున్న హక్కులను కూడా కాలరాస్తూ కార్మిక వ్యతిరేక కోడ్‌లను తీసుకొస్తుందని ఆరోపించారు. ఈనెల 16న నగరంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియం నుంచి ధర్నా చౌక్ వరకు భారీ ర్యాలీ, బహిరంగ సభ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, గంగాధర్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

చంద్రశేఖర్ కాలనీలో ఒకరి హత్య

నిజామాబాద్ అర్బన్, ఫిబ్రవరి 14 : నగరంలోని చం ద్రశేఖర్ కాలనీలో ఒకరి హత్యకు గురయ్యారు. మృతుడు స్థానికంగా నివాసం ఉండే జమీల్‌గా పోలీసులు గుర్తించారు. రోటీ దుకాణం వద్ద జరిగిన గొడవతో జమీల్, సోను మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. సోను ఓ ఆయుధంతో దాడి చేయగా ఘటన స్థలంలోనే జమీల్ మృతి చెం దాడు. నిజామాబాద్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసున్నారు. కేవలం ఈ గొడవ వల్లే హత్య జరిగిందా? లేక ఇతర కారణాలు ఉండి ఉంటాయా? అనే కోణంలో పోలీసులు అనుమానిస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో ఇద్దరు ఎక్సైజ్ ఎస్సైల బదిలీలు

సుభాష్‌నగర్, ఫిబ్రవరి 14:ఉమ్మడి జిల్లా పరిధిలో పని చేస్తున్న ఇద్దరు ఎక్సైజ్ ఎస్సైలు బదిలీ అయ్యారు. బిచ్కుం దలో పనిచేస్తున్న కె.అభిషేకర్‌ను నిర్మల్‌కు, బోధన్‌లో పనిచేస్తున్న బాలయ్యను మెదక్‌కు బదిలీ చేశారు. ఖమ్మం జిల్లా ఎల్లందులలో పనిచేస్తున్న గోవర్ధన్‌ను భీంగల్ ఎక్సై జ్ ఎస్సైగా నియమించారు. కరీంనగర్‌లో పనిచేస్తున్న ఎం.సింగ్‌ను ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ ఎస్సైగా నిజామాబాద్‌కు బదిలీ చేశారు.

హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన

నవీపేట,ఫిబ్రవరి14: మండల కేంద్రంలోని దర్యాపూర్‌లో బుధవారం వైఆర్‌జీ కేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఐవీ, ఎయిడ్స్ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సాయిలు, ఒడ్డె రవి, సవిత, స్వరూప, స్వప్న, పద్మ, తదితరులున్నారు.

అసెంబ్లీకి వెళ్లి ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలి

పెద్దబజార్, ఫిబ్రవరి 14: కేసీఆర్ కాళేశ్వరం గురించి అసెంబ్లీకి వెళ్లి చర్చల్లో పాల్గొని ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ అన్నారు. బుధవారం నగరంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టులో పిల్లర్లు కుంగిపో వడాన్ని నిర్మాణలోపాలను చూపించడానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, ప్రతినిధి బృందాలతో కలిసి మేడిగడ్డ వెళ్లడం జరిగింద న్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు స్థితిగతులపై అసెంబ్లీలో చర్చ జరపడానికి కేసీఆర్‌ను పిలిచిన ఆరోగ్యం బాగాలేదని చెప్పే కేసీఆర్ నిన్న నల్గొండలో జరిగిన బహిరంగ సభకు ఎలా వెళ్లాడని ప్రశ్నించారు. ఇప్పటికైనా అసెంబ్లీలో కాళే శ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న చర్చలో కేసీఆర్ స్పందించి అక్కడ జరిగిన లోపాలపై ఇతర అంశాలపై నిజాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత కేసీఆర్‌కు ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లానాయకులు సురేష్,తదితరులు పాల్గొన్నారు.

సొసైటీకి ఫెర్టిలైజర్ డ్రోన్ వితరణ

నందిపేట, ఫిబ్రవరి14: మండలంలోని ఖుద్వాన్‌పూర్ ప్రాథమిక వ్యవసాయ సంఘానికి బుధవారం ఇఫ్‌కో కంపెనీ అధికారులు రూ.20లక్షలు విలువ చేసే ఫెర్టిలైజర్ డ్రోన్‌ను ఉచితంగా అందజేశారు. డ్రోన్‌తో పాటు చార్జింగ్ చేయడానికి జనరేటర్, పెద్ద బ్యాటరీలు అదనంగా ఇచ్చారు.అంతే కాకుండా డ్రోన్‌ను తరలించడానికి వాహ నాన్ని సైతం ఉచితంగా అందజేశారు. ఫెర్టిలైజర్ డ్రోన్ ద్వారా ఎకరానికి రూ.200 వసూలు చేస్తున్నట్లు సొసైటీ అధికారులు తెలిపారు.

జిల్లాలో నూతన తహసీల్దార్ల బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న తహసీల్దార్ రామేశ్వర్

మోపాల్, ఫిబ్రవరి 14: మోపాల్ మండల తహసీల్దార్‌గా రామేశ్వర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఖాజాకుదుబుద్దీన్ బోధన్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో సిద్దిపేట జిల్లాకు చెందిన రామేశ్వర్ మోపాల్ మండల తహసీల్దార్‌గా బదిలీపై వచ్చారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన ఖాజాకుదుబుద్దీన్ కొత్తగా వచ్చిన రామేశ్వర్‌కు బాధ్యతలు అప్పగించారు. బదిలీపై వెళ్లిన కుదుబుద్దీన్‌కు రెవెన్యూ సిబ్బంది వీడ్కోలు పలికారు. కొత్తగా వచ్చిన రామేశ్వర్‌కు స్వాగతం పలికారు. ఈసందర్భంగా తహసీల్దార్ రామేశ్వర్ మాట్లాడుతూ మండలంలోని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. డిప్యూటీ తహసీల్దార్‌గా రాజేశ్వరి కూడా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజేశ్వర్, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

కోటగిరి తహసీల్దార్‌గా సునీత

కోటగిరి: కోటగిరి తహసీల్దార్‌గా సునీత బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల బదిలీలో భాగంగా కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం నుండి కోటగిరికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పని చేసిన తహసీల్దార్ ప్రభాకర్ డిచ్‌పల్లి తహసీల్దార్‌గా బదిలీ అయ్యారు. కోటగిరి తహసీల్దార్‌ను మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి విండో అధ్యక్షులు సునీల్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు షాహీద్, ఎంపీటీసీ మనోహర్, కాంగ్రెస్ నాయకులు శంకర్, ఖదర్, అన్సర్, హన్మంతు, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.



డిచ్‌పల్లిలో బాధ్యతలు స్వీకరిస్తున్న తహసీల్దార్

మోస్రా తహసీల్దార్‌గా మారుతీ బాధ్యతల స్వీకరణ

మోస్రా: మోస్రా మండల తహసీల్దార్‌గా పీ.మారుతీ బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. నిజామాబాద్ నార్త్ తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పీ.మారుతీ మోస్రా మండలానికి బదిలీపై వచ్చారు. మోస్రా తహసీల్దార్‌గా పని చేసిన శ్రీకాంత్ రావ్ కలెక్టర్ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దార్ సాయిలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

డిచ్‌పల్లి తహసీల్దార్‌గా ప్రభాకర్

డిచ్‌పల్లి తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రభాకర్

డిచ్‌పల్లి: మండల తహసీల్దార్‌గా ప్రభాకర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయ సిబ్బంది ఆయన్ను పరిచయం చేసుకున్నారు. ప్రభాకర్ గతంలో కోటగిరి మండల తహశీల్దార్‌గా పనిచేశారు.

జక్రాన్‌పల్లి తహసీల్దార్‌గా డి.కిరణ్మాయి

జక్రాన్‌పల్లి: జక్రాన్‌పల్లి తహసీల్దార్‌గా డి.కిరణ్మాయి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నిర్మల్ కలెక్టరేట్‌లో సూపరిండెంట్‌గా పని చేసిన డికిరణ్మాయి బదిలీపై జక్రాన్‌పల్లి తహసీల్దార్‌గా బాధ్యతలు తీసుకున్నారు. ఇదీ వరకు తహసీల్దార్‌గా పని చేసిన ఎంఎ.ఖలీం బదిలీపై రెంజల్ తహసీల్దార్‌గా బదిలీపై వెళ్లారు.

ఆర్మూర్ తహసీల్దార్‌గా గజానన్

పెర్కిట్: ఆర్మూర్ పట్టణ నూతన తహసీల్దార్‌గా కె.గజానన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నిర్మల్‌లో విధులు నిర్వహించి కె.గజానన్ ఆర్మూర్ తహసీల్దార్‌గా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు.

డొంకేశ్వర్ తహసీల్దార్‌గా వెంకటరమణ

డొంకేశ్వర్: డొంకేశ్వర్ మండల తహసీల్దార్‌గా వెంటకరమణ బాధ్యతలు చేపట్టారు. గతంలో డొంకేశ్వర్ తహ సీల్దార్‌గా విధులు నిర్వహించి రాములు బదిలీ కాగా ఆయన స్థానంలో భీమ్‌గల్ తహసీల్దార్ వెంకటరమణ బుధవారం డొంకేశ్వర్‌కు బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు.

బాధ్యతలు స్వీకరించిన వివిధ మండలాల ఎంపీడీవోలు

భీమ్‌గల్ రూరల్, ఫిబ్రవరి14: భీమ్‌గల్ ఎంపిడిఓగా సంతోష్ కుమార్, తహసీల్దార్ సరిత బాధ్యతలు చేపటారు.గతంలో పనిచేసిన ఎంపీడీవోరాజేశ్వర్ కామారెడ్డి బదిలీ పై వెళ్లారు. తహసీల్దార్‌గా పనిచేసిన వెంకటరమణ కా మారెడ్డికి బదిలీపై వెళ్లారు. భుధవారం ఎంపీడీవో సంతోష్ కుమార్‌ను పంచాయతీ కార్యదర్శులు, ఐకేపీ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు.

● ఇందల్వాయి ఎంపీడీవోగా అనంతరావు


ఇందల్వాయి: ఇందల్వాయి మండలఎంపీడీవోగా అనంతరావు బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి వచ్చిన నూతన ఎంపీడీ వోకు మండల ప్రజాపరిషత్ సిబ్బంది శాలువాతో సన్మా నించి పుష్పగుచ్చం అందజేశారు. కామారెడ్డిలో విధులు నిర్వహిం చారని బదిలీపైఇందల్వాయికి వచ్చినట్లు తెలిపారు.

● నవీపేట ఎంపీడీవోగా నాగనాథ్

నవీపేట: నవీపేట ఎంపీడీవోగా నాగనాథ్ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో నవీపేట ఎంపీడీవోగా పని చేసిన సయ్యద్ సాజిద్ అలీ కామారెడ్డి జిల్లాకు బదిలీ కాగా నిర్మల్ జిల్లా బాసర ఎంపీడీవోగా పని చేసిన నాగనాథ్ బదిలీపై నవీపేటకు వచ్చారు.

● రెంజల్ ఎంపీడీవోగా శంకర్

రెంజల్: రెంజల్ మండల ఎంపీడీవోగా శంకర్ బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఇది వరకు పని చేసిన ఎంపీడీవో శంకర్ బదిలీపై సంగారెడ్డి జిల్లా హత్నూర బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో కామారెడ్డి ఎంపీడీవోగా విధులు నిర్వహించిన శంకర్ బదిలీపై రెంజల్ ఎంపీడీవోగా బుధవారం బాధ్యతలు చేపట్టారు.



నూతన ఎంపీడీవోకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సిబ్బంది

జక్రాన్‌పల్లి ఎంపీడీవోగా ఎం.సతీష్‌కుమార్

జక్రాన్‌పల్లి: జక్రాన్‌పల్లి ఎంపీడీవోగా ఎం.సతీష్ కుమా ర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గాంధారి ఎంపీ డీవోగా ఎం.సతీష్‌కుమార్ బదిలీపై జక్రాన్‌పల్లి ఎంపీ డీవో బాధ్యతలు తీసుకున్నారు.

● ధర్పల్లి ఎండీవోగా బాలకృష్ణ

ధర్పల్లి: ధర్పల్లి ఎండీవోగా బాలకృష్ణ బాధ్యతలు బుధవారం స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన లక్ష్మణ్ ఆదిలాబాద్ జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతన ఎండీవో బాలకృష్ణ మాట్లాడుతూ మండల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

మోర్తాడ్ ఎంపీడీవోగా తిరుమల

మోర్తాడ్: మోర్తాడ్ మండలం ప్రజా పరిషత్ ఎంపీడీవోగా తిరుమల పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు పని చేసిన శ్రీనివాస్‌రెడ్డి సంగారెడ్డికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ నుంచి బదిలీపై వచ్చిన తిరుమల బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ఉద్యోగులు లు నూతన ఎంపీడీవోకు స్వాగతం పలికి శాలువతో సన్మానించారు.

● ముప్కాల్ ఎంపీడీవోగా ముజాఫర్

ముప్కాల్: ముప్కాల్ మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా బదిలీపై వచ్చిన ఎంపీడీవో ముజాఫర్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. సంగారెడ్డి జిల్లా కంకిరి మండలం నుంచి బదిలీపై వచ్చారు. గతంలో పని చేసిన ఎంపీ డీవో దామోదర్ మెదక్ జిల్లా బదిలి కాగా నూతన ఎంపీ డీవోబాధ్యతలు చేపట్టగా ఆయనను సన్మానించారు.

● బోధన్ ఎంపీడీవోగా వెంకటేష్ జాదవ్

బోధన్ రూరల్: బోధన్ ఎంపీడీవో వెంకటేష్ జాదవ్ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడవిధులు నిర్వహించిన ఎంపీడీవో పర్బన్న బిచ్కుందకు బదిలీ అ య్యారు.జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలో విధు లు నిర్వహిస్తున్న బోధన్‌కు బదిలీ అయ్యారు.

బాల్కొండ ఎంపీడీవోగా బాధ్యలు స్వీకరణ

ముప్కాల్: బాల్కొండ మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా బదిలీపై వచ్చిన ఎంపీడీవో కేతరి బాస్కర్‌రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. నిర్మల్ జిల్లా దస్తురబాద్ మండల అధికారిగా పని చేసి బదిలీపై వచ్చారు. గతంలో పని చేసిన ఎంపీడీవో సంతోష్‌కుమార్‌కు కామారెడ్డి జిల్లా సదాశివ్‌నగర్‌కు బదిలి కాగా నూతన ఎంపీడీవోకు బాధ్యతలు అప్పగించారు.

మండల అధికారుల బాధ్యతల స్వీకరణ

తాడ్వాయి, ఫిబ్రవరి 14: జిల్లాలో బుధవారం పలువురు తహసీల్దార్లు, ఎంపీడీవోలు బాధ్యతలు స్వీకరించారు. తాడ్వాయి తహసీలార్‌గా రహిముద్దిన్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ సునిత బదిలీపై వెళ్లారు. ఆమె స్థానంలో రహిముద్దిన్ బాధ్యతలు స్వీకరించగా సిబ్బంది స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డీటీ వెంకటేష్, ఆర్ఐ లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్ ఎంపీడీవోగా సంతోష్‌కుమార్

సదాశివనగర్: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా సంతోష్‌కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన కొండ లక్ష్మీ ఇతర ప్రాంతానికి బదిలీ అయి వెళ్లారు. ఈ సందర్భంగా సంతోష్‌కుమార్ మాట్లాడుతూ మండల ప్రజలు, అధికారులు, స్థానిక నాయకులు పూర్తి సహాయ సహకారాలు అందించాలని అభివృద్ధిలో తమ అందరితో కలిసి తోడ్పాడుతానని తెలిపారు.

రాజంపేట ఎంపీడీవోగా రాజేశం

రాజంపేట: రాజంపేట ఎంపీడీఓగా రాజేశం బుధవారం బాధ్యతలుస్వీకరించినట్లు ఎంపీఓ రఘురాం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ఎంపీడీఓ బాధ్యతలు స్వీకరించిన గతంలో నిజామాబాద్ జిల్లా ఎరుగట్ల మండలంలో పనిచేశారు.ఇక్కడ పనిచేసిన బాలకిషన్ నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలానికి బదిలీపై వెళ్లారు. అలాగే నూతన ఏపీఓగా వినోద్ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నసురుల్లాబాద్ తహసీల్దార్‌గా ప్రవీణ్‌కుమార్

నసురుల్లాబాద్: మండల నూతన తహసీల్దార్‌గా ప్రవీణ్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు, మండల ప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు బాధ్యతగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఇక్కడ పని చేసిన తహసీల్దార్ రాజు బదిలీపై వెళ్లడంతో నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించడం జరిగిందని ఆయన అన్నారు. ఆయన వెంట డిప్యూటీ తహసీల్దార్ బావయ్య, ఆర్ఐ హన్మాండ్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నసురుల్లాబాద్ ఎంపీడీవోగా నీలావతి

నసురుల్లాబాద్: నసురుల్లాబాద్ మండల నూతన ఎం పీడీవోగా నీలావతి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మండల కేంద్రంలో ఎంపీడీవో సుబ్రహ్మణ్యం బదిలీపై మెదక్ జిల్లాకు వెళ్లడంతో ఆయన స్థానంలో నిజామాబాద్ జిల్లా చందూర్ ఎంపీడీవోగా పని చేసిన నీలావతి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని, మండలంలోని ఆయా గ్రామ పంచాయితీలో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని ఆమె పేర్కొన్నారు. ఆమె వెంట ఎంపీవో రాము, పంచాయితీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

బీర్కూర్ ఎంపీడీవోగా భారతి

బీర్కూర్: మండల నూతన ఎంపీడీవోగా భారతి బుధ వారం ఎంపీడీవో కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆమె ఇదివరకు నిజామాబాద్ జిల్లా మోస్రా మండలం ఎంపీడీవోగా విధులు నిర్వర్తించారు. ఇటీవల జరిగిన బదిలీలో భాగంగా ఉన్నతా ధికారులు భారతిని బీర్కూర్‌కు బదిలీపై పంపించారు. ఇదిలా ఉండగా మొన్నటి వరకు బీర్కూర్ మండలానికి ఇంచార్జి ఎంపీడీవోగా కొనసా గిన సూపరింటెండెంట్ భానుప్రకాష్ యధాస్థానంలో సూపరింటెం డెంట్‌గా కొనసాగుతున్నారు. ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన భారతిని మండలంలోని పంచాయితీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించారు.

మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

కామారెడ్డి టౌన్, ఫిబ్రవరి 14: ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తానని డబ్బులు తీసుకుని మోసం చేసిన వ్యక్తిపైకేసు నమోదు చేసినట్లు సీఐ చంద్రశేఖర్‌రెడ్డి బుధవారం తెలిపారు. కామారెడ్డి పట్టణంలోని పెద్దబజార్‌లో నివాసం ఉండే మంగళిరాములుకు భిక్కనూర్ గ్రామానికి చెందిన పెద్దోళ్ల విజయ్‌కుమార్ అలియాస్ జైకుమార్ అనే వ్యక్తి కలెక్టర్ ఆఫీస్‌లోని ఎస్సీకార్పోరేషన్ విభాగంలో పనిచేస్తున్నానని తనకు కలెక్టర్ సీసీలు తెలుసునని దళితబంధు, డబుల్ బెడ్‌రూం, బీసీ బంధు ఇప్పిస్తానని‌చెప్పి మోసగించి రూ.39 వేలు డబ్బులు తీసుకున్నాడని తెలిపారు. రాములు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేయగా అసలు విజయ్ కుమార్ ఏ కార్యాలయంలో పనిచేయడం లేదని మాయమాటలు చెప్పి రాములును మోసం చేసినట్లుగా విచారణలో బయటపడిందని తెలిపారు. కావున ప్రజలు మోసాల బారినపడకుండా జాగ్రత్తగా ఉండాలని ఎవరైన మోసపూరిత మాటలు మాట్లాడి మోసం చేసే ప్రయత్నం చేస్తే ముందుగానే పోలీసువారికి తెలియజేయాలని సీఐ సూచించారు.

దేవస్థాన దుకాణాలకు వేలం

మాచారెడ్డి, ఫిబ్రవరి 14: మండలంలోని శ్రీవీరహనుమాన్ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో గల 18 దుకాణాలకు దేవాదాయశాఖ ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. ఇందులో 1 నుండి 10 షాపులకు నెలకు రూ.3500లుగా నిర్ణయించడమైందని, 11 నుంచి 20 వరకు నెలకు రూ.3వేల వరకు నిర్ణయించడమైందని తెలిపారు. మొత్తం 9 షాపులను ఈ వేలంలో దక్కించుకున్నారని మిగితా దుకాణాలకు ఈనెల 20 వరకు చాన్స్ ఉందని తెలిపారు. ఎవరైన ఆసక్తి ఉన్న వారు దేవాలయంలో సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయ, రెవెన్యూ‌పోలీసుశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

భిక్కనూరు, ఫిబ్రవరి 14: మండలంలోని జంగంపల్లిలో 44వ జాతీయరహదారి పక్కన ఉన్న శ్రీ కృష్ణమందిరం 19వ వార్షికోత్సవాన్ని ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామపెద్దలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు తెల్లవారుజామున స్వామివారిని తీరొక్క పూలతో అందంగా అలంకరించి ప్రభాత బేరి, ధ్వజారోహణము, గోపూజ, గీతాపారాయణము, స్వామివారికి ప్రత్యేక పూజలు, క్షీరాభిషేకం, యజ్ఞము, గణపతిపూజ, పుణ్యావచనము, లక్ష్మీ-సుదర్శన హోమము, మంత్రపుష్పము, భక్తులకు తీర్థప్రసాదాల వితరణ చేశారు. మధ్యాహ్నం పెద్దఎత్తున ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆశ్రమ కమిటీ ప్రతినిధులు వార్షిక నివేదిక, నిత్యపూజ పథకాన్ని భక్తులకు వివరించారు. సాయంత్రం స్వామివారి పల్లకిసేవ, రాత్రి ఆలయంలో భిక్కనూరు, రాజంపేట, దోమకొండ మండలాలకు చెందిన భజన మండలి సభ్యులతో భజన కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించారు.

పీఎం కిసాన్ పథకం కోసం ఈకేవైసీ చేసుకోవాలి

బీర్కూర్, ఫిబ్రవరి 14: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకం లబ్ధి కోసం రైతులు తప్పనిసరిగా ఈకేవైసీ చేసుకోవాలని ఏఈవో శ్రావణ్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం ద్వారా రైతు ఖాతాలో సంవత్సరానికి ఆరు వేల రూపాయలు జమ చేస్తుందన్నారు. అయితే రైతులు తమ ఆధార్ కార్డుకు మొబైల్ నెంబర్ అనుసంధానం చేసుకోవాలని సూచించగా, కొంత మంది రైతులు ఈకేవైసీ చేసుకున్నారని, మరికొంత మంది చేసుకోలేదన్నారు. ఈకేవైసీ చేసుకోని రైతులకు 15వ విడత డబ్బులు జమ కాలేదన్నారు. డబ్బులు జమ కాని రైతులు తమ దగ్గరలోని మీ సేవ కేంద్రాల వద్ద ఈకేవైసీ చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని పది రోజులు మాత్రమే ఉందన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

బీర్కూర్, ఫిబ్రవరి 14: పారిశుధ్య వారోత్సవాలలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుధ్య వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉండగా బుధవారం బీర్కూర్ మండలం రైతునగర్ గ్రామంలో కొనసాగుతున్న పారిశుధ్య పనులను స్పెషల్ ఆఫీసర్ రాజశేఖర్ పరిశీలించారు. గ్రామాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని గ్రామ కార్యదర్శికి సూచించారు.

ఉత్తమ డ్రైవర్లు , కండక్టర్లకు బహుమతులు

బాన్సువాడటౌన్, ఫిబ్రవరి 14: బాన్సువాడ ఆర్టీసీ డిపోలో ప్రగతి రథ చక్రాల అవార్డ్‌లో భాగంగా పట్టణ సీఐ కృష్ణ ఉత్తమ డ్రైవర్లు అలీ, లోక్‌పతి, రవీందర్, ఉత్తమ కండక్టర్లు, మధు, సుధాకర్, ఉత్తమ మెకానిక్‌లు శేఖర్‌రెడ్డి, దుర్గయ్యలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీ అభివృద్ధి బాటలో తెచ్చేందుకు కృషి చేస్తున్న సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ సరితాదేవి, ఆర్టీసీ సీఐ బన్సీలాల్, ఎంఎఫ్‌జీ కిష్టయ్య, ఆఫీస్ ఇన్‌చార్జి బసంత్ తదితరులున్నారు.



కామారెడ్డిలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న తల్లిదండ్రులు



బాన్సువాడలో పల్లకీ సేవ చేస్తున్న భక్తులు

ఘనంగా వసంత పంచమి వేడుకలు

- పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- పాఠశాలల్లో విద్యార్థులకు అక్షరాభ్యాసాలు
- భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు

కామారెడ్డిటౌన్, ఫిబ్రవరి14: కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని ఇల్చిపూర్ సరస్వతి ఆలయంలో బుధవారం వసంత పంచమి పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం చేపట్టారు. అమ్మవారికి పూజ కార్యక్రమాలు చేపట్టి భక్తులకు ప్రసాదం, అన్నప్రసాద వితరణ చేపట్టారు.

బాన్సువాడటౌన్: పట్టణంలోని శ్రీవిద్యాజ్ఞాన సరస్వతీ దేవి ఆలయంలో వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి అర్చకులు సంతోష్‌శర్మ, విజయ్‌శర్మ అమ్మవారికి సుప్రభాత సేవా, అభిషేకం, అర్చనలు చేపట్టారు. భక్తులు సమర్పించిన నూతన వస్త్రాలతో అమ్మవారిని అలంకరించారు. ఆలయ ధర్మకర్త శంభురెడ్డి దంపతులు ఉత్సవ విగ్రహానికి ప్రత్యేకపూజలు చేపట్టారు. అనంతరం పల్లకీ సేవ నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులుచేసిన శ్రీ మాత్రేనమః అనే నామస్మరణతో పట్టణమంతా మారుమోగిపోయింది. ఆలయ ప్రాంగణంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో వినోద్‌రెడ్డి, ప్రమోద్‌రెడ్డి, అరుణ్‌రెడ్డి, బసంత్, మహిళా, భక్తులు తదితరులున్నారు.



లింగంపేట సరస్వతి శిశుమందిర్‌లో అక్షరాభ్యాసం చేస్తున్న విద్యార్థులు

బీబీపేట: మండలకేంద్రంతోపాటు ఆయా గ్రామాలు, పాఠశాలలో వసంత పంచమి వేడుకలను పురస్కరించుకుని సరస్వతి దేవి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులకు అక్షరభ్యాసం చేశారు. పాఠశాలలో సరస్వతి దేవి పూజ కార్యక్రమాలు నిర్వహించి శ్లోకాలు పఠించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● చిన్నారులకు అక్షరాభ్యాసం

భిక్కనూరు: మండలంలోని ఆయాగ్రామాల్లో అంగన్‌వాడీ సెంటర్లు, ప్రైవేటు పాఠశాలల్లో బుధవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సెంటర్లు, ఆయా పాఠశాలల్లో సరస్వతి దేవీ చిత్రపటానికి అర్చకులు, ఉపాధ్యాయులు ప్రత్యేక పూజలు నిర్వహించి విద్యార్థులకు తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం అంగన్‌వాడీ సెంటర్లు, ఆయాపాఠశాలల్లో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈమేరకు ప్రైవేటు పాఠశాలల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

లింగంపేట: మండల కేంద్రంలోని సరస్వతీ శిశు మందిరంలో బుధవారం ఘనంగా వసంత పంచమి వేడుకలు జరుపుకున్నారు. సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు చేశారు. కొత్తగా 100 మంది విద్యార్థులకు అక్షరాభ్యాసం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రబంధకారిణి అధ్యక్షుడు కొత్త దుర్గయ్య, పాఠశాల ప్రబంధకారిణి ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కోశాధికారి చందు, రాజ్‌కుమార్‌లతోపాటు ఉపాధ్యాయులున్నారు.

● నెమ్లి సాయి ఆలయంలో..

నసురుల్లాబాద్: నసురుల్లాబాద్ మండలంలోని నెమలి సాయి ఆలయంలో బుధవారం వసంత పంచమి సందర్భంగా భక్తులు సాయి ఆలయాన్ని చేరుకుని సాయిబాబాను దర్శించుకున్నారు. అనంతరం భక్తులు వసంత పంచమిని పురస్కరించుకుని చిన్నారులతో అక్షరభ్యాసాన్ని చేయించారు. సాయి ఆలయ సిబ్బంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

చికిత్స పొందుతూ కానిస్టేబుల్ మృతి

కామారెడ్డిటౌన్,ఫిబ్రవరి 14: కామారెడ్డి పట్టణంలోని దేవునిపల్లి ఆర్యక్షత్రియ సంఘంవద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్రవాహనం నుండి కిందపడిన కానిస్టేబుల్ కార్తిక్(33) చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్ఐ రాజు తెలిపారు. కామారెడ్డి పట్టణంలోని పెద్దబజార్‌లో నివాసం ఉండే కార్తీక్ ఈనెల 11 న దేవివిహార్‌లోని తన స్నేహితుడి ఇంట్లో ఫంక్షన్‌కి హాజరై తిరిగి ఇంటికి బయలుదేరి వస్తుండగా మార్గమధ్యలో దేవునిపల్లి ఆర్యక్షత్రియ సంఘం ఎదురు గా కుక్క అడ్డురావడంతో దాని తప్పించబోయి అదుపు తప్పి ద్విచక్రవాహనం నుంచి కిందపడిపోయాడని తెలిపారు. ఈ ప్రమాదంలో కార్తీక్ తలకు తీవ్ర గా యాలు కాగా కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు రిఫర్ చేయగా కుటుంబీకులు కిమ్స్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందడాని తెలిపారు. మృతుని సొదరుడు వినయ్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యా ప్తు చేస్తున్నామని తెలిపారు. కాగా మృతుడు కుటుంబీకులు కార్తీక్ అవయవాలను దానం చేశారు.

రోడ్డుపై బైఠాయించి గ్రామస్థుల నిరసన

పిట్లం, ఫిబ్రవరి 14: మండలంలోని అల్లాపూర్-బుర్నాపూర్ గ్రామాలకు కాంట్రాక్టర్ నూతనంగా బీటీ రోడ్డు పనులు నాణ్యతతో చేయడం లేదని అల్లాపూర్ గ్రామస్థులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. కాంట్రాక్టర్ బీటీ రోడ్డు పనులు తూతూ మంత్రంగా వేస్తున్నారని, ఒక పక్క పనులు నడుస్తుంటె మరో పక్క బీటీ రోడ్డుపై వెసిన తెలిపోతుందని వాపోయారు. కాంట్రాక్టర్ నాణ్యతతో కూడిన పనులు చేయకుంటే భారీ ఎత్తున గ్రామస్థులందరం కలిసి భారీ ఎత్తున నిరసన చేపడతామన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

పిట్లం, ఫిబ్రవరి 14: మండల కేంద్రంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై నరేష్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మండల కేంద్రంలో పిట్లం తిమ్మనగర్ ప్రధాన రహదారి పక్కన వ్యాపార సముదాయాల ఆవరణలో వ్యక్తి మృతిచెంది ఉండడంతో గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చెరుకొని మృతదేహా న్ని పరిశీలించారు. మృతుని వయస్సు (35-40) ఉంటుందని తెలిపారు. ఎవరికైనా వివరాలు తెలిస్తె పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

ఘనంగా గంగమ్మ ఆలయ వార్షికోత్సవం

బీర్కూర్, ఫిబ్రవరి 14: మండల కేంద్రంలో గంగమ్మ ఆలయ 11వ వార్షికోత్సవ వేడుకలను బుధవారం గంగపుత్రులు ఘనంగా జరుపుకున్నారు. గంగపుత్ర సం ఘం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు నిండు కడవల ను తలపై పెట్టుకుని మంగళ హారతులతో బాజా భజంత్రీలతో ఊరేగిం పుగా ఆలయానికి తరలివెళ్లారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అమ్మవారికి అభిషేకం చేసి మొక్కులు చెల్లించారు.

ఎయిడ్స్‌పై అప్రమత్తంగా ఉండాలి

తాడ్వాయి, ఫిబ్రవరి 14: ఎయిడ్స్‌వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని కళాకారుల ప్రతినిధి సాయిలు యాదవ్ తెలిపారు. బుధవారం మండలంలోని చిట్యాల, తాడ్వాయి గ్రామాలలో బుధవారం తెలంగాణ ఎయిడ్స్‌కంట్రోల్‌శాఖ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక కళాజాత కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బుర్రకథలు పాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు సుజాత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చిన్న పిల్లలకు విటమిన్ ఏ అవసరం

డొంకేశ్వర్, ఫిబ్రవరి14: ప్రభుత్వ ఆసు పత్రిలో ఉచితంగా లభించే ఏ ద్రావణాన్ని చిన్నపిల్లలకు తప్పనిసరిగా అందించాలని డొం కేశ్వర్ మండల సూపర్‌వైజర్ సురేందర్ అన్నా రు. బుధవారం డొంకేశ్వర్ మండలం నూత్‌పల్లి, దత్తాపూర్ గ్రామాలలో చిన్న పిల్లలకు ఉచితం గా విటమిన్ ఏ ద్రావణాన్ని అందించే కార్యక్ర మంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లలు విట మిన్ ఏ లోపించడం వల్ల కంటిచూపు మందగించి రే చీకటి వంటి సమస్యలు వస్తాయని సూచిం చారు. ప్రతీఒక్కరు తప్పకుండా పిల్లలకు మందులను అందించాలని కోరారు.

గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి

దోమకొండ, ఫిబ్రవరి 14: మండలంలోని గొట్టిముక్కుల గ్రామానికి చెందిన పాగొంటి పోచవ్వ (55) బుధవారం ఉపాధిహామీ పనులు చేస్తూ గుండెపోటుతో మృతిచెందింది. పోచవ్వ ప్రతీరోజు లాగే గ్రామంలో బామనికుంట నుంచి సీతారాంపూర్ పెద్దచెరువుకు వచ్చే కాలువలో పనులు చేస్తోంది. ఈ క్రమంలో ఆమెకు ఛాతి నొప్పి ఉందని సదరు కూలీలతో చెప్పి సొమ్మసిల్లి పడిపోయింది. వెంటనే తోటి కూలీలు, ఫీల్డ్ అసిస్టెంట్ అంజాగౌడ్ దోమకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. వైద్యులు పరిశీలించి పోచవ్వ మృతిచెందినట్లు నిర్ధారించారు. సమాచారం తెలుసుకున్న ఇన్‌చార్జి ఎంపీడీవో తిరుపతిరెడ్డి, ఏపీవో రజని, టీఏ రాజేశ్వర్ ఆసుపత్రికి చేరుకుని పోచవ్వ మృతదేహాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఏఎస్సై సుబ్రహ్మణ్యచారి తెలిపారు.

పాఠశాలలో సరస్వతి మాతా విగ్రహావిష్కరణ

సదాశివనగర్, ఫిబ్రవరి 14: మండలంలోని లింగంపల్లి యూపీఎస్ పాఠశాలలో వసంత పంచమి సందర్భంగా సరస్వతి మాత విగ్రహాన్ని బుధవారం ఆవిష్కరించారు. పాఠశాల ఉపాధ్యాయులు గ్రామాభివృద్ధి కమిటీ, గ్రామ పెద్దల ఆర్థిక సహయంతో విగ్రహం ఆవిష్కరించి ఘనంగా పూజలు నిర్వహించారు.

సెల్‌ఫోన్ల రికవరీలో జిల్లాకు తొలిస్థానం

కామారెడ్డిటౌన్, ఫిబ్రవరి14: రాష్ట్రంలో సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా సెల్‌ఫో న్ రికవరీలో కామారెడ్డి జిల్లా తొలిస్థానంలో నిలిచిందని ఎస్పీ సింధూశర్మ బు ధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు 1053 ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందించామని పేర్కొన్నారు. కామారెడ్డి పరిధిలో 398, బాన్సువాడలో 442, ఎల్లారెడ్డిలో 213సెల్‌ఫోన్లను రికవరీచేశామని తెలిపారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

బీర్కూర్, ఫిబ్రవరి 14: మండల కేంద్రంలోని తోట్ల హనుమాన్ ఆలయ ఆవరణలో దుర్గామాత, సంత్ గులాబ్ బాబా ఆలయాల నిర్మాణానికి బుధవారం శ్రీకారం చుట్టారు. శ్రీ కాళీ దండి స్వామి వారి ఆధ్వర్యంలో వేద పండితులతో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భవాని కమిటీ అధ్యక్షుడు మాదప్ప, ఆనంద్ పటేల్, గంగాగౌడ్, విజయ్, కన్నా, రాజశేఖర్, భక్తులు పాల్గొన్నారు.

ప్రసాద వితరణ

గాంధారి, ఫిబ్రవరి 14: గాంధారి మండల కేంద్రంలోని శ్రీరాముని ఆలయంలో ప్రసాద వితరణను పైడి ఎల్లారెడ్డి గ్రామస్థులకు అందించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాన్ని ప్రతీ ఇంటికి పంపిణీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవ్, డీసీసీబీ జిల్లా డైరెక్టర్ సాయికుమార్, ఎంపీటీసీలు పత్తి శ్రీను, తూర్పురాజు, దర్శన్ గుప్తా, గంగయ్య, మహేష్ పాల్గొన్నారు.

బాన్సువాడలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ప్రారంభం

బాన్సువాడటౌన్, ఫిబ్రవరి14: పట్టణ కేంద్రంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని కామారెడ్డి లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ భార్గవ సుధీర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక వ్యవహారాలను రిజర్వ్ బ్యాంకు గుర్తించిన సంస్థల ద్వారానే చేయాలన్నారు. ఇలాంటి సంస్థల్లో మోసాలు జరిగితే అంబుడ్స్‌మెన్ ద్వారా పరిష్కారం పొందొచ్చన్నారు. కార్యక్రమంలో కెనరా బ్యాంకు మేనేజర్ రవి, శివకుమార్, యూనియన్‌బ్యాంకు మేనేజర్ చంద్రకాంత్, భువనేశ్వర్, ఎస్‌బీఐ మేనేజర్ రాజు, శ్రీకాంత్, కోఆపరేటివ్ బ్యాంకు మేనేజర్ జయశ్రీ ఉన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

ప్రియా 35 - యాత్ర-2
దర్శన్ - హనుమాన్
శాంతి - గుంటూరు కారం
ప్రియా 70 - ఈగల్, లాల్‌సలాం

బాన్సువాడ

వెంకటేశ్వర - లాల్ సలామ్
మహేశ్వరి - ఈగల్

చికెన్ ధరలు

రకం		లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	100	170	190
వెన్‌కాబ్(కిలో)	:	100	180	200